నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 14 అక్టోబర్ 2024 10 పేజీలు




# అంగరంగ వైభవంగా దసరా సంబరాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా దసరా వేడుకలను నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య శమీ పూజ మహోత్సవం జరగగా ఆకులను ఒకరికొకరు పంచుకొంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ మహోత్సవాన్ని జరుపుకునీ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

(వివరాలు లోపలి పేజిల్లో)

















## హుజురాబాద్‌లో
# హైడ్రా కలకలం
### - కూల్చివేతలపై ప్రజల ఆందోళన




**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు త్వరలో జరగనున్నాయని వార్త ప్రచారం కావడంతో హుజురాబాద్ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దసరా వేడుకల సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు అధికారులు చేస్తే తాను (మిగతా 2లో)

# హుజురాబాద్‌లో హైడ్రా కలకలం

**(మొదటి పేజి తరువాయి)**

అడ్డుకుంటానని, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా హుజురాబాద్ ప్రజల్లో చర్చ మొదలైంది. ఇటీవల హుజురాబాద్ పట్టణంలోని పలు అక్రమ కట్టడాలపై ఓ పార్టీ నాయకుడు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చివరికి అతడు లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. లోకాయుక్త సైతం అధికారులకు త్వరలో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంతే కాకుండా ఇటీవల జిల్లా అధికారులు రహస్యంగా వచ్చి హుజురాబాద్ లో పలు చెరువులను, కుంటలను కొలతలు వేశారని, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల హద్దులను నిర్ణయించారని ప్రచారం జరుగుతుంది. దీంతో ఫలానా వ్యక్తుల భూములు ఎఫ్టిఎల్ కింద ఉన్నాయని, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇంతే కాకుండా ఇటీవల ఓ ప్రముఖ నాయకుడి వెంచర్‌లో విక్రయం చేసిన ఫ్లాట్స్ కూడా కొన్ని బఫర్ జోన్ లో ఉన్నాయని, అవి కూడా పోతాయని ప్రచారం జరుగుతుండడంతో ఇటీవల ఆ ఫ్లాట్ ను కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు సైతం ఆందోళన చెందుతున్నారు. మోడల్ చెరువు హద్దులు కూడా నిర్ణయించారని, వాటిలో కూడా కొందరి ప్లాట్లు పోతాయని ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు విద్యానగర్ చివర్‌లో ఉన్న ఎస్సారెస్పీ భూములను ఇటీవల కొంత మంది గుడిసెలు వేసుకోవడం, చిన్నచిన్న రేకుల షెడ్లు వేయడం చేశారని, వాటిని కూడా తొలగిస్తారని, అది కారులు వాటిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. వరంగల్ రోడ్ లోని ఒక ఫంక్షన్ హాల్ ఆ పక్కన నిర్మాణమైన ఇండ్లు కూడా అక్రమమని, వాటిపై అనేక ఫిర్యాదులు కూడా వచ్చాయని, వాటిపై కూడా విచారణ అధికారులు చేశారని ప్రచారం జరుగుతుంది. పెద్ద పాపయ్యపల్లి రోడ్‌లోని కొన్ని కట్టడాలపై అధికారులు విచారణ చేశారని తెలుస్తుంది. పట్టణంలోని పలు అక్రమ కట్టడాలపై సైతం విచారణలో జరిగాయని, వాటిపై త్వరలోనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని సమాచారం. వివిధ రకాల ప్రచారాలు పట్టణంలో విస్తృతంగా జరుగుతూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుండ్ల చెరువు, గంగనకుంట, మోడల్ చెరువు పరిసర ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను, అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటే మంచిదేనా అని పలువురు ప్రజలు అంటుండగా, అమాయకులను బలి చేయకూడదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కొంతమంది బడా నాయకులు యదేచ్ఛగా ఆక్రమణలు చేసినా పట్టించుకోని అధికారులు.... పేదలపై వేటు వేస్తే సహించేది లేదని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా హైడ్రా కలకలం హుజురాబాద్ లో కొత్త చర్చకు దారితీసింది. అధికారులు స్పష్టమైన వివరణ ఇస్తే తప్ప జరుగుతున్న ప్రచారంలో నిజ నిజాలు తెలియవు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

**- ఆనందోత్సాహాల మధ్య రామ్ లీలా వేడుకలు**

**సూర్య, హుజురాబాద్**

దసరా పండగ పర్వదిన వేడుకలు శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపు కున్నారు. దసరా పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవా లయం, అయ్యప్ప దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, రామచంద్రస్వామి ఆలయం, రంగనాయకుల గుట్ట వద్దగల ఆంజనేయస్వామి ఆలయం, కేసి క్యాంపులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ వాహనాలకు పూజలు నిర్వహించారు. పిండి వంటలతో, కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సాయంత్రం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రామ్ లీలా రావణాసుర వధ కార్యక్రమం ప్రజల, ప్రజా ప్రతినిధుల సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని శ్రీరామచంద్ర స్వామి ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించిన వాహనంలో డప్పు



చప్పుళ్లతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా మైదానంకు తీసుకొని వచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి....**

హుజురాబాద్ పట్టణంలో శనివారం రాత్రి జరిగిన దసరా వేడుకల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి, కూతురు శ్రీనికా రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. మైదానంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని దసరా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్



పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం రామ్ లీలా కార్యక్రమంలో భాగంగా రావణా సుర వధ కార్యక్రమం జరిగింది.

# యువకుల ఆగడాలు అరికట్టాలని గ్రామస్తుల ఆందోళన

**- డ్రగ్స్ సేవిస్తూ దాడులకు పాల్పదుతున్నరని నిరసన - మూడు గంటల పాటు రోడ్డుపై ధర్నా,రాస్తారోకో**

**సూర్య,రాయికల్**

గ్రామంలో కొంతమంది యువకులు డ్రగ్స్ సేవిస్తూ, పండగ వేలలో గ్రామంలో ఇతరులపై దాడులకు పాల్పడుతున్నారని,వారి ఆగడాలను అరికట్టాలని కోరుతూ మండలములోని రామాజీపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు గల రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు .గ్రామస్థుల వివరాల ప్రకారం గ్రామం లోని ఓ వర్గానికి చెందిన యువకులు డ్రగ్స్ కు అలవాటు పడి,ప్రతి పండగ వేళల్లో ఇతర వర్గ ప్రజలను, మహిళల్ని అవహేళన చేస్తూ, యువ కులపై, వ్యక్తులపై దాడులకు పాల్పడుతున్నారని, అలాగే ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని వాపోయారు.కాగ దసరా రోజున ఓ వర్గానికి చెందిన యువకుడు జమ్మి చెట్టు వద్ద రక్షణ గా వుంటే, ఆకారణంగా అట్టి యువకులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని,అలాగే గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద రోడ్డుపై నిలుచున్న



వ్యక్తులపై దాడికి పాల్పడి,వాహనాన్ని ధ్వంసం చేశారని,అట్టి దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనీ కోరుతూ పోలీస్ స్టేషన్ ముందు జగిత్యాల, రాయికల్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో,ధర్నా నిర్వహించారు.గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో, రాయికల్ ఎస్సై సుధీర్ రావు గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపినప్పటికీ, గ్రామస్తులు ఉన్నత అధికారులు వచ్చి దాడులకు పాల్పడుతున్న యువకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో దాదాపు మూడు గంటలకు పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల రూరల్ సి. ఐ. కృష్ణారెడ్డి వచ్చి గ్రామస్తులకు సర్ది చెప్పిన వినలేదు.దాడికి పాల్పడిన యువకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,గ్రామంలో ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు. గ్రామస్తులు తమకు ఏర్పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదు చేస్తే,అట్టి యువకులపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలపడంతో గ్రామస్తులు మూకుమ్మడిగా ఆందో ళన విరమించి పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు.అనంతరం సి. ఐ.కృష్ణారెడ్డి మాట్లాడుతూ దాడులకు పాల్పడిన ప్రతి వ్యక్తులు శిక్ష అర్హులేనని,మహిళలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు, చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకున్న శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాజిపేట గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఎస్పీ ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పూజా కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్, డిఎస్పీ లు రఘు చందర్, ఉమ మహేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు, SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రూరల్ సి.ఐ కృష్ణ రెడ్డి,RSI లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

**- ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న పోలీస్ కమీషనర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ, వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ( శాంతి భద్రతలు ) లక్ష్మినారాయణ, ఏసీపీలు విజయ్ కుమార్ (సీసీఆర్బి), మాధవి రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్ , కుమారస్వామి , జానీమియా , శ్రీధర్ రెడ్డి , సిఐలు సృజన్ రెడ్డిలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యనగర్ చౌరస్తాలో షమీ పూజలో భాగంగా ఆయుధ పూజ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని భాగ్యనగర్ చౌరస్తా వద్ద విజయదశమి దసరాను పురస్కరించుకొని షమీ పూజా కార్యక్రమంలో భాగంగా ఆయుధ పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన షమీ పూజలో స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో వేలసిల్లాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలతో చల్లగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ వాసులు పాల్గొన్నారు.

## అలరించిన " పూర్వ" విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో ఆదివారం విశ్వ ప్రగతి విద్యాలయంలో 2010 - 11 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు తమకు బోధించిన గురువుల ను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి ముచ్చట్లను వారు గుర్తు చేసుకున్నారు. తమ అభివృద్ధికి కారణమైన ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ వారి వల్లనే తాము గొప్ప వారం అయ్యామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.మాడ రాజిరెడ్డి కరస్పాండెంట్ సంపత్ రెడ్డి ఉపాధ్యాయులు ఉమాశంకర్ నాగరాజు నరేంద్ర చారి వేణుగోపాల్ కరుణాకర్ రూప తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

## - నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వినయ్‌ని అభినందించిన ఇన్స్పెక్టర్ రవి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కు చెందిన ఆకునూరు స్వరూప రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒకటి కాదు రెండు కాదు, ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు సీఐ రవి మర్యాద పూర్వంగా పిలిచి శాలువతో సన్మానించారు. 2023 సం.లో కేంద్రీయ విద్యాలయంలో టి జి టి (పి & హెచ్. ఈ), 2024 ఫిబ్రవరిలో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ (పి. డి) ఇటీవల వెలువడిన డిఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డి.ఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వ కారణమని సీఐ తెలిపారు.



పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు. వినయ్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యా ర్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు. యువత దేశానికి వెన్నుముక లాంటిదని యువతీ యువకులందరూ ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని కోరారు. కొందరు యువతీ యువకులు వ్యసనాలకు, కోరికలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు తమ ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించా లని కోరారు. వినయ్ చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో యూనివర్సిటీలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్, ప్రభు దొడ్డ కుమారస్వామి, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చివేస్తే అడ్డుకుంటా

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో హైడ్రా మాదిరిగా పేదల ఇండ్లను అధికారులు కూల్చివేస్తే తాను అడ్డుకుంటానని, వారికి అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ ఇటీవల అధికారులు కొలతలు తీసుకుని వెళ్లారని, పేదల జోలికి వస్తే తాను అడ్డుకుంటానని, తన ప్రాణాలైనా అడ్డుపెట్టి పేదలకు నష్టం కాకుండా చూస్తానని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలు ఎవరైనా తమకు కష్టం, నష్టం కలుగుతుంటే ఎప్పుడైనా ఫోన్ చేస్తే తాను వచ్చి సహాయం చేస్తానని, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు మీకు అందరికీ అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు కష్టం కలిగితే తాను చూస్తూ సహించని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, నాయకులు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం (ముషాయిరా)కు హాజరైన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరంలోని ఎస్ ఎఫ్ ఎస్ గార్డెన్ లో శనివారం రాత్రి నిర్వహించిన అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం ముషాయిరా కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ముషాయరాలు సమాజానికి మేలుకొలుపుగా దోహదపడతాయన్నారు. సమాజంలో జరుగుతున్న సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ప్రజలను తట్టి లేపేందుకు సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఉర్దూ కవి సమ్మేళనాలు నిర్వహణ అత్యంత ఆవశ్యకమన్నారు కోమటిరెడ్డి. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి విచ్చేసిన సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్‌ని శాలువా కప్పి నరేందర్ రెడ్డి ఆత్మీయంగా సన్మానించారు. ముషాయిరాకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డికి నిర్వాహకులు ఆత్మీయంగా సన్మానించారు.

## మండలంలో ఘనంగా విజయదశమి వేడుకలు

**- చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ల్లో ఆయుధపూజ**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో 17గ్రామాల్లో శనివారం చెడుపై మంచి సాధించిన విజయానికి సాంకేతికంగా జరుపుకునే విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ మాత పూజతో పాటు జమ్మి పూజ నిర్వహించి ఒకరికి ఒకరు జమ్మి ఆకు పట్టుకొని ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఎస్సై బండి రాజేష్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకల్లో భాగంగా దుర్గమాత పూజతో పాటు,ఆయుధపూజ, వాహన పూజ,శమీ పూజలు పోలీస్ సిబ్బందితో కలిసి జరుపుకున్నారు. పూజ అనంతరం ఆయుధాలపై పురోహితులు వేదమంత్రాలతో పూజించి ఇచ్చిన అక్షతలను చల్లారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని కోరుతూ పోలీసు సిబ్బందికి, మండలం ప్రజలకు ఎస్సై రాజేష్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి వేడుకల్లో మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై బండి రాజేష్ తమ పోలీస్ సిబ్బందితో ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు,గ్రామ పంచాయతీల కార్యదర్శులు,పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బల్మూరి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన తొంటి లక్ష్మి, శ్రీరాం ప్రభాకర్ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చేరగా వైద్య ఖర్చులు అధికం కావడతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను ఆశ్రయించారు. స్పందించిన వెంకట్ సిఎంఆర్ ఎఫ్ చెక్కులను తొంటి లక్ష్మి కి రూ. 29,000, శ్రీరాం ప్రభాకర్‌కి రూ. 17,000 మంజూరు చేపించారు. కాగా చెక్కులను కాంగ్రెస్ నాయకులు బండి అవినాష్, కంబాల రమేష్ చేతుల మీదుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అందించారు.

## ఘనంగా దసరా వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండల వ్యాప్తంగా దసరా వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్దదైన దసరా పండుగ సందర్భంగా ప్రజలు ఉదయం నుండే నూతన వస్త్రాలు ధరించి వివిధ దేవాలయాలకు వెళ్లి పూజలు జరుపుకున్నారు. వాహనాలకు అలంకరణ జరిపి పూజలు జరిపారు సాయంత్రం ఆలయాలలో షమీ పూజలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని పెద్దవారి ఆశీర్వచనాలు తీసుకొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. 10 రోజుల పాటు కొలువైన దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు పోలీస్ స్టేషన్లో సిఐ రవిఆధ్వర్యంలో జరిగిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఎస్సై ఆరోగ్యంతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డికి పలువురు దసరా శుభాకాంక్షలు

**సూర్య కొత్తపల్లి**



ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డికి దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది కనకం వంశీ కిరణ్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చర్చించినట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

పాఠశాలల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 14నుండి 17 వరకు జోగులాంబ గద్వాలలో జరుగు అండర్-14 క్రికెట్ పోటీలకు గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్,కే. అస్లాం.ఎంపికైయినట్లు పి,డి బాబు శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 4 తేదీన సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయినా అస్లాంను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గూడూరి అనిత కుమారి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యం

**- పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్**

**సూర్య, జమ్మికుంట రూరల్**



గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యం అని పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తెలిపారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను గత పది రోజులుగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం గెలుపొందిన క్రికెట్ టీం క్రీడాకారులకు నగదుతో పాటు ట్రోఫీలను పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అందజేశారు. మొదటి బహుమతి సాధించిన ఏజె లెవెన్ క్రికెట్ టీం కెప్టెన్ రెడ్డబోయిన అజయ్‌కి రూ. 12000 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. అదే విధంగా రెండో బహుమతి ఈగల్ 11 క్రికెట్ టీం కెప్టెన్ బోయిని వినయ్ సభ్యులకు రూ. 8 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, పల్లె సంపత్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలు

**సూర్య వీణవంక**



తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం స్వామి వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడని తెలిపారు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అవడంతో గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. స్వామిది నిరుపేద కుటుంబం అయినందున ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గా దేవి నిమజ్జనం

**సూర్య, హుజురాబాద్**



తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజించి దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఆదివారం భక్తులు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. హుజురా బాద్ పట్టణంలోని విద్యానగర్, శివాజీ నగర్, హనుమాన్ దేవాలయం ఆవరణ, పాత మార్కెట్ ఏరియా, కొత్తపల్లి తదితర ప్రాంతాల లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు, మహిళా భక్తురాళ్ళు అమ్మవారి విగ్రహాన్ని అందం గా అలంకరించిన వాహనంపై డప్పుచప్పుళ్లతో కోలాటాలతో నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్ర మంలో విద్యానగర్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మ్యాకల రాజిరెడ్డి, సారంగపాణి, సంజీవ రెడ్డి, తిరుపతి రెడ్డి, సదాశివ రెడ్డి, రవీందర్, గంగాధర్, పుల్లారెడ్డి, రాజిరెడ్డి, లావణ్య, రాజు, అక్కు వినయ్, పిల్లి తిరుపతి, శనిగరపు అభిరామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గ మాత నవరాత్రులు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో 20 సంవత్సరాల నుండి దుర్గ మాత నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి.



## కొత్తపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త పెల్లి పట్టణంలో జరిగిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పాల్గొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 14 అక్టోబర్ 2024 4


# అంబరాన్నంటిన దసరా సంబరాలు

## - మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య మెట్‌పల్లి**

డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వివిధ గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. దుర్గా నవరాత్రులలో చివరి రోజు మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మెట్‌పల్లి పట్టణంలోని అతిపురాతన చెన్నకేశవ ఆలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి. అమ్మవారిని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వ్యవసాయ మార్కెట్ వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి జమ్మి గద్దె వద్ద షమీ పూజ నిర్వహించి దసరా ఉత్సవాలను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి పట్టణంలోని కోదండ రామాలయం, అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. శ్రీ శక్తి ఆలయ నవదుర్గ కమిటీ, లక్ష్మీ నరసింహ దేవాలయం, బంటు పేట యువసేన, ఫ్రెండ్స్ వెల్ఫేర్, మున్నూరు కాపు యువజన సంఘాల సమాఖ్య, పటేల్స్ యూత్, గోల్ హనుమాన్ నవదుర్గా కమిటీ,హనుమాన్ నగర్ కమిటీ తదితర కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాల వద్ద అమ్మవారికి ఘనమైన పూజలు నిర్వహించి నిమజ్జనానికి ర్యాలీగా తరలించారు. పుర వీధుల గుండా వ్యవసాయ మార్కెట్ యార్డులోకి ఊరేగింపుగా తరలివచ్చిన అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో దర్శనం ఇవ్వగా మహిషాసుర దహనం చేశారు. మహిషాసుర మర్ధిని కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. దసరా ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చిన ప్రజలకు ప్రత్యేక వేదిక వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, కొమిరెడ్డి కరం చందలు వేరువేరుగా ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజే శారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ఉమామహేశ్వరరావు,సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ చిరంజీవి ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# జగిత్యాలలో ఉడిపి హోటల్ ఇడ్లిలో జెర్రీ

## - హోటల్ ఎదుట వినియోగదారుల ఆందోళన - బాధితుల ఫిర్యాదుతో హోటల్ యజమానిపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో గణేష్ భవన్ ఉడిపి హోటల్‌లో ఓ మహిళ ఇడ్లీ ఆర్డర్ చేసి తినే ప్రయత్నంలో దానిలో జెర్రీ కనిపించింది. దీంతో హోటల్ యజమానితో వాగ్వాదానికి దిగిన బాధితురాలు హోటల్ ఎదుట ఆందోళనకు దిగింది. ఈ సంఘటన స్థానిక ప్రజలను కలవరపెట్టడంతో పాటు హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం ఒక మహిళ తన కుటుంబంతో కలిసి గణేష్ భవన్ ఉడిపి హోటల్‌కు వచ్చి ఇడ్లీ ఆర్డర్ చేసింది. ఆమె తన చిన్నపిల్లలకు ఆహారం అందించే ప్రయత్నంలో ఇడ్లీలో జెర్రీ కనిపించింది. ఈ ఘటనతో షాక్‌కు గురైన ఆమె హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చిన్నపిల్లలు ఉన్నారు. వారు తింటే పరిస్థితి ఏమిటి? అంటూ ఆమె హోటల్ యజమానిని నిలదీసింది. మహిళ నిరసన చేయడంతో హోటల్ యజమాని ఆమెకు సమాధా నం ఇవ్వాలని



ప్రయత్నించాడు. మొదట జెర్రీ కాదని, అది కేవలం నల్ల దారం వల్ల తలెత్తిన సమస్య అని చెప్పిన యజ మాని, ఇడ్లీని తన నోట్లో వేసుకుని చూడటానికి ప్రయ త్నించాడు. అయితే తాను కూడా జెర్రీ అని నిర్ధారించుకున్న తరువాత, హోటల్ యజమాని ఆ ఇడ్లీని ఉమ్మివేశాడు. ఈ క్రమంలో బాధితు రాలు హోటల్ ముందు ఆందోళన చేపట్టింది. స్థానికులు కూడా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోటల్ యాజమా న్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళ రోడ్డుపై బైఠాయించి, హోటల్ యాజమా న్యం నిర్లక్ష్యానికి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు అక్కడి నుంచి వెళ్లబోమని డిమాండ్ చేసింది. హోటల్ యాజమాన్యం ఇడ్లీలను బల్దియా ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బాధితురాలు, ప్రజలు అడ్డుకున్నారు. ఇడ్లీలను రోడ్డు మీదే పారవేసి, ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోటల్ నిర్వహణలో క్వాలిటీ నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో, ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు. దీనిపై వెంటనే స్థానిక మున్సిపల్ అధికారులు ఆహార సురక్షితత్వ విభాగం స్పందించి, హోటల్‌ను పరిశీలించి, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించడంలో విఫలమయ్యారని నిర్ధారించారు.మహిళ చేసిన ఫిర్యాదుతో, పోలీసులు హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. హోటల్‌ను తాత్కాలికంగా మూసి వేశారు.

## వెంకటాపూర్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఆది కార్తీక్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆది కార్తీక్ ను గ్రామ కాంగ్రెస్ పక్షాన ఘన స్వాగతం పలికి, శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేశ్, ఆలయ డైరెక్టర్ పిట్టల రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్కము చిట్టి బాబు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ నబీ, కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్,రాసత్ పాషా, ధ్యాగ రాజీ రెడ్డి, సయ్యద్, మహమ్మద్ నసీర్, రాకేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ దసరా సమ్మేళనం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం నిర్వహించారు. శనివారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ పోటీల్లో విజేతలకు, దసరా క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జమ్మి ఆకులు పంచుకొంటూ అలయ్, బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా ప్రత్యేక సీనియర్ సిటీజేన్స్ పిలుపు పత్రికలను సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, పబ్బా శివానందం, రాజ్ మోహన్, కంద్లే గంగాధర్, కాలగిరి గంగ రెడ్డి, రాజేశ్వర్, ఉప్పుగళ్ల మురళిదర్, దేవేందర్ రావు, నారాయణ, సత్యనారాయణ, పుప్పాల నర్సింగా రావు, క్యాదాసు నాగయ్య, కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్ మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి పుణ్యతిథి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని కృష్ణా రెడ్డి నగర్ కాలనీలో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం సాయి పుణ్యతిథి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చ నలు, అభిషేకాలు నిర్వహించారు. కాగడ హారతితో మొదలుకొని ఆలయ సంకీర్తన, అభిషేకం, పతాకారోహణ, స్వస్తి పుణ్యాహవాచనం, మంటప స్థాపన, స్థాపిత దేవత హవాసం, విశ్వకళ్యాణ యజ్ఞం, మహా పూర్ణాహుతి, కార్యక్రమాలను నిర్వహించారు. గీతా సత్సంగ్ సభ్యులు లలితా సహస్ర నామ పారాయణం, సంధ్య హారతి కార్యక్రమాలు నిర్వహించారు, సత్య సాయి భజన బృందం భజనచే హారతి జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదా లను అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణలు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్న పూజ నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ వేడుకల్లో మహా ఈవెంట్స్ రంగు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక సంగీత కచేరీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నర్సింహులు, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, మైలరపు లింబాద్రి, మాడిశెట్టి ప్రభాకర్, దొంతుల నాగ భూషణం, దొంతుల పవన్, నర్సింగ్ రావు, మట్టి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, సత్య సాయి సేవ బృందం భక్తులు పాల్గొన్నారు

## ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన అన్నా చెల్లెల్లు

**- అభినందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన లక్కం రిషిత లక్కం మనిరాజ్ అనే అన్నా చెల్లెల్లు ఇటీవల ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన సందర్భంగా జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఆదివారం కలిశారు. ఎమ్మెల్సీ వారిని శాలువలతో సన్మానించి మేమంటో అందజేసి అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ సాయిబాబా పుణ్యతిథి వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోనీ సాయి రామా నది తీరంలో గల సాయిబాబా దేవాల యంలో ఆదివారం 106వపుణ్య తిథి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి స్వామివారికి కాగడ హారతి, ఆలయ సంకీర్తన, అభిషేకము, పతాకరోహణ,గణపతి పూజ, పుణ్యాహ వచనం, కలశాభిషేకముతో పాటు విశ్వకర్యాన యజ్ఞం, విశేష హారతి, తీర్థప్రసాదాలను వితరణ చేశారు సాయంత్రం సంధ్య హారతితో పాటు పల్లకి సేవ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీజారతి నిర్వహించారు. సాయినాధుని పుణ్యతీతి వేడుకల సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు జగిత్యాల జిల్లాతో పాటు కరీంనగర్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల భక్తులు హాజరై బాబను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కార్య నిర్వహణ అధికారి కే కాంత రెడ్డి త్రాగునీరు,క్యూ లైన్‌ల ఏర్పాటు, చలువ పందిర్లు, లడ్డు ప్రసాదలను ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మెల్యేను, ప్రజా ప్రతినిధులను వేద పండితులు వారిని పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ వేడుకలలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, భక్తులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వినియోగదారునిపై ఉడిపి హోటల్ నిర్వాహకుల దాడి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో గల ఓ ఉడిపి హోటల్ నిర్వాహకులు శనివారం వినియోగదారునిపై దాడికి పాల్పడ్డారు. జగిత్యాల పట్టణానికి చెందిన పాపన్న కిషన్ టిఫిన్ చేయడం కోసం ఉడిపి హోటల్ కు వెళ్లి పూరీ కోసం టోకెన్ కొనుగోలు చేశాడు. అయితే నిర్వాహకులు ఎంతసేపు నిరీక్షించినా టిఫిన్ అందివ్వకపోవడంతో ఇదేమని ప్రశ్నించిన కిషన్ పై హోటల్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com




# ఘనంగా దసరా వేడుకలు - శమీ పూజ మహోత్సవం

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం దసరా వేడుకలలో భాగంగా శమీపూజ నిర్వహించి భక్తులకు ఆలయ పండితులు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా శమీ( జమ్మి చెట్టు) పూజ విశిష్టత గురించి ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్ వివరించారు. పురాణాల ప్రకారం పాండవులు అరణ్యవాసం సమయంలో జమ్మిచెట్టుపై ఆయుధాలు పెట్టారని ఆచెట్టు నుంచి ఆయుధాలు తీసి యుద్ధానికి వెళ్తే విజయం కలిగిందని ప్రతీతి. మనం జమ్మి చెట్టు అని పిలిచే శమీవృక్షం ప్రస్థావన రామాయణ, మహాభారతాల్లో మనకు కనిపిస్తుంది. రావణుని సంహరించే ముందు శ్రీరామచంద్రుడు,కౌరవులపై విజయాన్ని సాధించేముందు పాండవులు శమీ వృక్షానికి పూజలు చేశారు. వారికి విజయాలను అందించిన శమీవృక్షాన్ని పూజిస్తే మనకు కూడా భవిష్యత్తులో విజయాలు లభిస్తాయన్న నమ్మకంతో విజయ దశమి నాడు జమ్మి చెట్టుకు పూజలు చేస్తారు. త్రేతాయుగంలో శ్రీరాముడు ఆదిపరాశక్తిని జమ్మి ఆకులతో పూజించిన తర్వాత రావణుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి దశమినాడు విజయం సాధించాడని దేవీ భాగవతం చెబు



తుంది. ద్వాపరయుగంలో పాండవులు పన్నెండేళ్ల అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి వెళ్లే ముందు తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీద దాచిపెట్టి విరాటరాజు వద్ద కొలువుకు వెళ్లారు. అజ్ఞాతవాసం ముగిసాక సంవత్సరం తర్వాత తిరిగి వచ్చి శమీ వృక్షానికి సమస్కరించుకుని, ఆ ఆయుధాలు ధరించి అర్జునుడు గోగ్రహణంలో కౌరవులపై విజయం సాధించడంతో జమ్మీ చెట్టుకు పూజ చేస్తారు.దసరా రోజున చారిత్రక జమ్మిచెట్టు వద్దకు వెళ్లి కంకణాలు కట్టుకొని పూజలు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా జమ్మి చెట్టుకు ప్రదక్షిణలు చేస్తూ, పసుపు కుంకుమలతో పూజించాలి. సాయంసంధ్యా సమయంలో జమ్మి చెట్టు వద్ద ఆవ నూనెతో దీపం వెలిగించాలి. ఇలా చేయడం వలన జాతకంలో ఏలినాటి శని ప్రభావం ఉన్నా, అర్ధాష్టమ శని, అష్టమ శని వలన కలిగే దుష్ప్రభావాలు పోతాయని నమ్మకం.శమీ పూజ చేసి జమ్మి ఆకులను పెద్దలకు పంచి వారి ఆశీర్వాదం తీసుకుంటారు. జమ్మి చెట్టును చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. జమ్మి చెట్టు వేళ్లు భూసారాన్ని పెంచుతాయి. జమ్మి చెట్టును నాటు వైద్యంలోనూ ఉపయోగిస్తారు. ఈ చెట్టు గాలి ఆరోగ్యానికి మంచిదని అంటారు.అందుకే శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేయాలని అంటుంటారు. మరోవైపు, శ్రీ రాముడు కూడా రావణునిపై యుద్ధం చేసి విజయదశమినాడు విజయం సాధించిన శమీ వృక్షాన్ని పూజించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అందుకే దసరా పండుగ రోజు సాయంత్రం జమ్మి చెట్టు వద్ద అపరాజితా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనం అనే శ్లోకాన్ని చదువుతూ జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.ఇలా చేయటం వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని,శని దోషాలు పోతాయని భక్తుల నమ్మకం. శమీ పూజ వేడుకల్లో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు అందె శివప్రసాద్, పాతకుల అనిల్, మడ్లపల్లి శ్రీనివాస్, వేముల వెంకటేశం, గీస సురేష్, అమరగాని సాయికుమార్, కొండ రాంప్రసాద్, వైద్య నందకిషోర్, చింతమల్ల నాగరాజు, దేవసాని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీలో అట్టహాసంగా దసరా రాంలీల

## - వేలాది మంది మధ్య రావణసురుని భారీ కటౌట్ పేల్చివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో శనివారం రాత్రి అట్టహాసంగా దసరా ఉత్సవాలు జరిగాయి. రాంలీలా సందర్భంగా స్టేడియంలో టపాకాయలు, బాంబులతో అమర్చిన రావణాసురుని పది తలల భారీ కటౌట్ ను ఏర్పాటు చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్. టి.యు.సి యూనియన్ లు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించగా, సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం రాంలీల కార్యక్రమంకు సహకారం అందించారు. ఈ కార్యక్రమం ను వీక్షించడానికి సెంటినరీ కాలనీ, రత్నాపూర్, పన్నూరు, కలవచర్ల, నాగపల్లి,బేగంపేట, లద్నాపూర్, ఆదివారం పేట, బుధవారం పేట, రాజాపూర్,ములకలపల్లి తో సహా పలు గ్రామాల నుంచి భారీగా సింగరేణి ఉద్యోగులు గ్రామస్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఈ కార్యక్ర మాన్ని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు-అలివేణి, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు-విజయలక్ష్మిలు ప్రారంభించారు.



బాంబులు, టపాకాయలు మోతల మధ్య రావణాసురుని భారీ కటౌను పేల్చివేశారు. ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో వేలాదిమంది తమ సెల్ ఫోన్లలో ఈ దృశ్యాలను బంధీ చేస్తూ, కేరింతలు కొడుతూ, ఆనందోత్సవాల మధ్య దసరా నిర్వహించుకు న్నారు. జమ్మి ఆకు ఒకరి చేతిలో ఒకరు పెట్టుకుంటూ ఆలిం గనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం గుంజపడుగు రఘుపతి, సీఎంఓఏ నాయకులు టీ. నాగేశ్వరరావు, డీవై పీఎం పీ. రాజేశం, ఏఐటీయూసీ ఐ.ఎన్. టీ.యు.సి నాయకులు వై.వి.రావు, కోటా రవీందర్ రెడ్డి, జూపాక.రామచందర్,ఎమ్.ఆర్.సి రెడ్డి, బత్తుల రమేష్,ఆల్లంకి రామారావు, సత్రం సమ్మయ్య, సందేల కుమార్, పీవీ గౌడ్, పెద్ది సమ్మయ్య, మర్రి.ఓదెలు, డీ.టీ.రావు, మంగయ్య, కాటం సత్యం, దుండే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు. కాగా మంథని సీఐ బొల్లంపల్లి రాజు, రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్ర కుమార్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఆటపాటలతో అలరించిన అలనాటి విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆటపాటలతో అలనాటి విద్యార్థులు అలరించారు. పాఠశాల నాటి ముచ్చట్లతో ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. 21 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమూహం నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ లో గల మాతృశ్రీ విద్యాలయం లో 2003లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏకమై కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేఎన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.భోజరాజు శ్రీనివాస్ సాంబయ్య భూపెల్లి మల్లేష్ ఆరేపల్లి శంకర్ జంగేపల్లి రాజేష్ కే కిషన్ లను మెమెంటో అందజేసి శాలువతో సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే అలనాడు పాఠశాలలో చేసిన అల్లర్లను ఒకే వేదికపై పంచుకున్నారు. ప్రస్తుతం చేసిన ఉద్యోగాలు పనులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులు వారికి ఉన్న అనుబంధంతో ఒక్కొక్కరిని పేరు పేరునా పిలిచి పలకరించారు. ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముగిసింది. ఈ కార్యక్రమంలో మతిన్ ఖాన్ (మురాద్ ఖాన ) దండే రమేష్, గడ్డి సతీష్, ఉప్పుల నాగరాజు, వహీదా, మంజుల, శ్యామల, సుమలత, వనిత , కల్పన, చంద్రమౌళి ,ఆంజనేయులు, మాచర్ల సంతు, నిమ్మతి శ్రీనివాస్, శ్వేత, అద్వాలమహేందర్, రాజేందర్, దండే శారద, బొడ్డుపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీతలకు మంత్రిచే సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణ భారతదేశ 8వ సాహిత్య సమ్మేళనంలో రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన వ్యవసాయ అధికారి, ఆదర్శ రైతు యాదగిరి శ్రీనివాస్‌కు దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించా లననే సదుద్దేశంతో చేస్తున్న కార్యక్రమాలకుగాను జాతీయ కర్షక రత్న అవార్డును మరియు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ప్రకృతి వైద్యంతో పాటు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయినందుకు గాను వైద్య రత్న అవార్డును ఏడవ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందజే యడం జరిగింది. వీరిద్దరిని మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకి పరిచయం చేస్తూ, వారు చేసిన సేవలను వివరించడం జరిగింది. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ వ్యవసాయ, సహాయం, వైద్యం అందుబాటులో ఉంచుతూ పేదవారికి అందించడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని, ప్రస్తుత కాలంలో యువత కూడా సరికొత్త విధానాలతో,వైద్య వ్యవసాయ రంగం వైపు అడుగులు వేయడం శుభ పరిణామనీ అన్నారు. యాదగిరి శ్రీనివాస్, డాక్టర్ శరణ్య యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు,సేవా కార్యక్రమాలు చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. అనంతరం శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి, మేకల మారుతి యాదవ్, ప్రసాద్, గోవిందులు పాల్గొన్నారు.

## ఈత చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య, మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బోయినపేట పరిసరాల్లో ఆదివారం ఈత చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురికి చెందిన తాటి శంకర్ గౌడ్ (55) కల్లు తీస్తుండగా ఈత చెట్టుపై నుంచి పడి ఈ ప్రమాదం జరిగిందని, ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## డప్పు కళాకారులకు సన్మానం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన డప్పు కళాకా రులకు అదే గ్రామవాసి తడిగొప్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. డప్పు కళాకారులను సన్మానించిన కుమారస్వామిని గ్రామస్తులు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పోశాల సదానందం గౌడ్, పుప్పాల నాగార్జున రావు, గూడెపు జనార్దన్ రెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, పచ్చిక జగన్మోహన్ రెడ్డి, పచ్చిక సదాశివరెడ్డి, ఉయ్యాల పోశాలు,ఉయ్యాల కృష్ణాకర్, ఉయ్యాల అశోక్,ఉయ్యాల సాగర్, పంజాల శ్రీనివాస్, గ్రామస్తులు,డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంతి నగర్‌లో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయస్వామి ఆలయం లేకపోవడంతో ప్రశాంత్ నగర్ చెందిన నగరవాసులు ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆలయానికి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కు చెందిన కాలనీవాసులు కంటిపూడి రామకృష్ణ, యు.శ్రీనివాస్, డి.సత్తిబాబు, ఎన్. కృష్ణారావు, వెంకటేశ్వరరావు, జి.వి.ఆర్.రెడ్డి, కే.సందీప్, కుమారస్వామి, తిరుపతి గౌడ్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ నడవకుండా అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**- 800 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకారం అందించండి**

**- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆధ్వర్యంలో డీజీపీని కలిసిన గులాం అహ్మద్, స్కూల్ ప్రతినిధులు**

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని నడిబొడ్డున కే.కే హాస్పిటల్ ఎదురుగా ఉన్న వీధిలో హుదా హై స్కూల్‌ను నడవకుండా అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌తో పాటు స్కూల్ ప్రతినిధులు, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. గత 22 సంవత్సరాల నుండి నగరంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్కూల్‌ను నడుపుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తూ, ఫీజులో ఎక్కువ శాతం వెసులుబాటు కల్పిస్తూ సేవే పరమావధిగా నడిపిస్తున్న హుదా హై స్కూల్ నడవకుండా మిన్హాజోద్దీన్, రజియుల్లా ఖురేషి, ఆలీముల్లా



ఖురేషితో పాటు మరికొందరు కలిసి అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, 800 మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే ప్రమాదం ఉందని, కుట్రలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఆగంకానివ్వమని, 800మంది విద్యార్థుల చదువును నిరాటంకంగా కొనసాగించేందుకు ఎంఐఎం పార్టీ మద్దతు హుదా హైస్కూల్‌కు ఉంటుందని అసదుద్దీన్ ఓవైసీ అభయమిచ్చారు. స్కూల్ యాజమాన్యం అగ్రిమెంట్ చేసుకున్న బిల్డింగ్ యజమాని అకస్మాత్తుగా మరణించడంతో కొందరు తాము వారసులమని బుకాయిస్తూ అట్టి బిల్డింగును ఖాళీ చేయాలని ఇందులో స్కూల్‌ను నడవనివ్వమంటూ దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంలో వారసులుగా చలామణి అవుతున్న వారు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కావద్దని ఎంఐఎం పార్టీ హుదా హైస్కూల్‌కు అండగా ఉంటుందని, స్కూలుకు మద్దతుగా నిలవాలని తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ తెలిపారు. హుదా హైస్కూల్ ప్రెసిడెంట్ అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతిఫీ, ఖాలీద్ లతిఫీ తదితరులు డిజిపిని కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబాకు కొవ్వొత్తులతో నివాళి

**సూర్య, హుజురాబాద్**



ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రజా ఉద్యమకారుడు రచయిత జిఎన్ సాయిబాబా మృతి చెందడం పట్ల ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా జీవించి ఉన్నంతకాలం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, పీడిత ప్రజల బాగోగుల కోసం తపన పడ్డారని అన్నారు. తాను ఒక రచయితగా రచనల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి ప్రయత్నం చేశాడని అన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి అందే అన్ని రకాల వాటిని ప్రజలకు చేరువ చేయడానికి ప్రయత్నం చేశారని అన్నారు. పీడిత వర్గాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే చర్యలను ఆయన నిస్వార్థంగా ఖండించేవాడని అన్నారు. ఆయన మృతి బడుగు, బలహీన వర్గాలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భీమోజు సదానందం, పలకల ఈశ్వర్ రెడ్డి, పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, మార్త రవీందర్, ఓదెలు, తునికి సమ్మయ్య, వెంకన్న, రవీందర్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఐలయ్య, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ విజయదశమి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ విజయదశమి అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. వీణవంక మండల కేంద్రంలో శనివారం జరిగిన దసరా వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రామస్థులతో కలిసి శమీ పూజల్లో పాల్గొనగా ప్రముఖ వేద పండితుడు జగదీశ్వర శర్మ మంత్రోచ్చారణల మధ్య జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదే రోజు రాత్రి వీణవంక ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రావణసు రవధ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలు చేసే మంచి పనులు అన్నింటిలో విజయం కలగాలని ఆశిస్తూ మీరు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించే శక్తి సామర్థ్యాలు ఎల్లవేళలా మీకు తోడుగా ఉండాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ ఉప సర్పంచ్ భాను చందర్ తో పాటు గ్రామ బిఆర్ఎస్ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన ఆర్టిస్టు నాగరాజు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనుక నుండి మరో వాహనం ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి అనంతరం ఎంజీఎం కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పలువురు దసరా శుభాకాంక్షలు

**సూర్య కొత్తపల్లి / రామడుగు**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది కనకం వంశీ కిరణ్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## గిద్దె పెరుమాండ్ల స్వామి ఆలయంలో సుడా చైర్మన్ పూజలు

**సూర్య కరీంనగర్ టౌన్**



విజయదశమి దసరాను పురస్కరించుకొని నగరంలోని కోతి రాంపూర్‌లో గల శ్రీ గిద్దె పెరుమాండ్ల స్వామి ఆలయంలో షమీ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు. గోమాతకు తొలి పూజ చేసిన అనంతరం శ్రీ గిద్దె పెరుమాండ్ల స్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకొని కరీంనగర్ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖంగా ఉండాలని శ్రీ గద్దె పెరుమాండ్ల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సుడా చైర్మన్ హోదాలో తొలిసారి శ్రీ గిద్దె పెరుమాండ్ల స్వామి ఆలయానికి విచ్చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారికి ఆలయ అర్చకులు సిబ్బంది శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## పోతిరెడ్డిపల్లిలో దసరా వేడుకలు

**సూర్య, వీణవంక**



దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలను నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య శమీ పూజ మహోత్సవం జరగగా ఆకులను ఒకరికొకరు పంచుకొంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ మహోత్సవాన్ని జరుపుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి కోరారు.

## స్టార్ యూత్ అధ్యక్షుడిగా గుంటి కుమార్

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామ స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుంటి కుమార్‌ను ఎన్నుకున్నారు. కుమార్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలుపుతూ యూత్ చేసే సేవలకు ముందుండి సహకరిస్తానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా మంచాల నిఖిల్ కుమార్,క్యాషియర్ చింతలకోటి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో శనివారం సాయంత్రం యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి స్వగృహంలో అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు జరిగాయి. గ్రామస్తులు, వివిధ కులపెద్ద మనుషులు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని శమీ వృక్షాన్ని ప్రతిష్ఠింపజేసి శమీ వృక్షానికి సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో దసరా పూజలు జరిపి వృక్షం నుండి ఆకులు తీసుకుని ప్రజలందరూ ఆప్యాయత, అనురాగాలతో పరస్పరంగా ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం ఎప్పటిలాగే దసరా రోజున స్కాలర్ షిప్ 220 మంది పేద విద్యార్థులకు రూ.4,40000 అందజేశారు. అనంతరం పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు ఒక్కటే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని, చదువు ద్వారానే మహిళ సాధికారతను మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, గ్రామ ప్రజలందరికి ఈ సందర్భంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## మెహర్ నగర్లోలో షమీ పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని బ్యాంక్ కాలనీ డిమార్ట్ మెహర్ నగర్‌లో విజయదశమి దసరాను పురస్కరించుకొని, శ్రీదుర్గా సేవా సమితి షమీ పూజా కార్యక్రమంలో భాగంగా ఆయుధ పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మెహర్ నగర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన షమీ పూజలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో విలసిల్లాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో చల్లగా జీవించాలని, అమ్మవారిని కోరుకున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, మెహర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**సూర్య ముత్తారం**



హాస్పిటల్‌లో చేరిన వ్యక్తిని పరామర్శించిన మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి. అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాజర్ల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశానుసారం హాస్పిటల్‌లో ఉన్న గాదర్ల హరీష్‌ను, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. డాక్టర్ కిషోర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనం నిర్వహించారు. దసరాకు ముందు తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా మాత కు పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని చేశారు. ఆయా దుర్గామాతలను తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి చివరి రోజు ప్రత్యేక వాహనంపై కూర్చోబెట్టి పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేయడం జరిగింది. భక్తులు భాజా భజంత్రీలతో పాటు మహిళలు కోలాటాల నృత్యాలతో దుర్గామాతను సాగనంపారు. ఎస్ఐలు పెట్టం చంద్రకుమార్, కొట్టే ప్రసాద్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుగులోత్ రాఘవ (7వ తరగతి) ఈనెల 4 వతేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన SGF ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాని నరేష్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం ఉపాధ్యాయ బృందం అభినందించారు.





# చదువే సకల సమస్యలకు పరిష్కారం

## - ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ ఏం పి ఆర్ చంద్రశేఖర్

**సూర్య గంభీరావుపేట**



చదువే సకల సమస్యలకు పరిష్కారమని నర్మాల వాస్తవ్యుడు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ మరాఠీ చంద్రశేఖర్ అన్నారు. గ్రామానికి చెందిన పలువురు యువతీ,యువకులు ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా మరాఠీ పరివారం తరపున మల్లిఖార్జున్,చంద్రశేఖర్,అజయ్ లు ఉద్యోగాలు పొందిన వారితో పాటు వారి తల్లి,దండ్రులకు స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదలకు స్వయం క్రమశిక్షణ పాటించాలని, మిత్రులతో పిల్లలు తిరిగేటప్పుడు నిఘా పెట్టాలన్నారు. కసితో కష్ట పడిన చదువు వృధా కాదన్నారు. ఇంకా పలువురు వక్తలు మాట్లాడుతూ మరాఠీ సోదరులు ఉన్నత చదువుతో ఉద్యోగాలు పొంది పలువురికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు.సన్మానం పొందిన వారిలో రంగినేని పల్లవి ఏఈఈ, అంగూరి బాల నర్సు సీఐఎస్ఎఫ్ జవాన్, కస్తూరి వంశీ ఆర్మీ, పాక వేణు యాదవ్ పోలీస్ కానిస్టేబుల్, పాక రంజిత్ యాదవ్ ఆర్మీ జావాన్, తొట్ల కుమార్ యాదవ్ టీచర్, చింతల విద్యా రాణి టీచర్, ఎంద్రాల అనన్య వైద్యురాలు, పసుపునూరి శ్రీలేఖ సీఏ, ఐసీఐసీఐ జోనల్ మేనేజర్ ఉన్నారు. కార్యక్రమంలో మండల విధ్యా ధికారి గంగారాం, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు, తిరుపతి గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఓరగంటి నర్సింహులు, వైస్ చైర్మన్ ధ్యానబోయిన రాజు, నిమ్మల రమేశ్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్లు మల్లేశం, శ్రీరాములు, ఆంజనేయులు, కిషోర్, రత్నాకర్ అనిల్ ఉమర్ అలీ సత్యనారాయణ, రాజు, మహేశ్,కళ్యాణ్ రాజేందర్ మల్లేశం శ్రీనివాస్ సూరజ్ స్వామి రాజు భాస్కర్ నవీన్ యువకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# లైసెన్సు లేని పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి

## - బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండలం నీలోజుపల్లి గ్రామ రైతులతో కలిసి సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఆరుగాలం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సరం కాలం సరిగ్గా సహకరించక ఎకరానా ఎనిమిది క్వింటాళ్లు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్సు లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు. అలాగే రైతులు పత్తి మిల్లులోకి తీసుకుపోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7500 ఏదైతే ఉందో, మిల్లులో రైతుకు ఆ ధర అమలు కావడం లేదు. మరి ఒక పక్క కేంద్ర ప్రభుత్వం,మద్దతు ధర క్వింటాల్కి 7500 ప్రకటించినప్పటికీ మిల్లులలో అమలు కావడం లేదు పత్తి మిల్లు వ్యాపారస్తులు 6000 రూపాయలకే క్వింటాలకు ధర నిర్ణయించి అడ్డగోలు దోచుకుంటున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం కలెక్టర్ గారు చొరవ తీసుకొని పత్తి మిల్లుయజమానుల తో చర్చలు జరిపి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా అలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులను దోపిడి అరికట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్ ని కోరడం జరుగుతుంది. లేనియెడల పెద్ద ఎత్తున రైతులతో కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేలా మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పి సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజా ల శ్రీధర్, రైతులు సింగిరెడ్డి శంకర్,ఎర్ర నాగరాజు, కదుదుల రవి, అనుమూల రవి, ఆవుల రాములు, గుడేటి వెంకట్రెడ్డి, అనుముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో యువకుడు మృతి

**సూర్య, ఎల్లారెడ్డి పేట**



ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డైలసిస్ టెక్నీషియన్ మాధవ్ శనివారం గుండె పోటుతో మృతి చెందాడు. నల్గొండ జిల్లాలోని నాగర్జున్ సాగర్ పైలాన్ కాలనికి చెందిన కోపురి మాధవ్(30) గత కొన్ని నెలలుగా అశ్విని హాస్పిటల్ లో డైయలసిస్ టెక్నీషియన్ గా పని చేస్తూ ఓ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. కాగా శనివారం ఉదయం ఇంటి తలుపులు తీయకపోయేసరికి అనుమానం వచ్చిన ఇంటి యజమాని తలుపులు తెరచి చూస్తే విగత జీవిగా పడి ఉన్నాడు. ఇది వరకే అతనికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తెలుస్తున్నది, మృతి కి గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ కారణం అయ్యి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని మృతుడి బంధువులకు అప్పగించారు.

# గుండెపోటుతో అంగన్ వాడి టీచర్ మృతి

**సూర్య గంభీరావుపేట**



గుండెపోటుతో అంగన్ వాడి మృతి చెందిన సంఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన కర్నింగు భారతమ్మ (55) అనే అంగన్వాడీ టీచర్కు శనివారం రోజున గుండె నొప్పి రావడంతో వెంటనే హైదరాబాద్ తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే భారతమ్మ మృతి చెందిందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో 1992-93 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ప్రాథమిక పాఠశాలలో సందడిగా సాగింది. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకుని చిన్ననాటి బాల్య స్మృతులు గుర్తు చేసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు. పలకరింపులతో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులు సుధాకర్, లింగారెడ్డి, ప్రభాకర్, రఘుపతి రావులను మెమోంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అపురూప క్షణాలను సెల్ఫోనలలో బంధించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చందనం హరికృష్ణ, లింగాల లింగయ్య, ఎడ్ల కిషన్, ఎండి హైమద్ పాష ,గుమ్మడి రాజశేఖర్, గాజుల రామస్వామి, రాజేశం, మల్లారెడ్డి, శ్రీనివాస్, నేరెళ్ల నర్సయ్య, గుగ్గిళ్ళ గంగాధర్, స్రవంతి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# తడగొండలో దుర్గామాత శోభ యాత్ర

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో నవరాత్రులు పూర్తి చేసుకొని శ్రీ రాజరాజేశ్వరి అవతారంలో దుర్గామాత శోభాయాత్రకు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా దీక్షా స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని విధి విధిన గడప గడపకు మహిళలు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

# రెడ్డి సంఘ సభ్యులతో సంక్షేమాభివృద్ధికి కృషి

## - రెడ్డి జెఏసి కన్వీనర్ భూంపల్లి రాఘవరెడ్డి

**సూర్య ఇల్లంతకుంట**



గ్రామాల్లో రెడ్డి కుల సంఘ సభ్యులతో సంక్షేమాభివృద్ధికి రెడ్డి కుల బంధువుల సమన్వయంతో కృషి చేస్తా నని రెడ్డి సంఘం మండల జే ఏ సి కన్వీనర్ భూంపల్లి రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పొత్తూరు గ్రామ రెడ్డి సంఘ సమావేశం గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షులు భూంపల్లి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన మండల జేఏసికన్వీనర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక రెడ్డి సభ్యులు సంఘం అభివృద్ధి కి పాటుపడాలని, ప్రతి సభ్యులు గ్రామ అభివృద్ధి కి తొడ్పాటుకు కృషి ఎక్కువ ఉండాలన్నారు. ప్రతి ఎన్నికల్లో సత్తా చాటేలా ఉండి చైతన్యం వుండేలా నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ప్రతి సభ్యునిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యూవజన సంఘం అధ్యక్షులు వడియాల సాయి చరణ్ రెడ్డి, మందాటి లక్ష్మారెడ్డి,ఊట్కూరి కిష్టారెడ్డి, చెరుకు మల్లారెడ్డి, భూంపల్లి వేణు, రాజారెడ్డి మందటి శ్రీనివాస్ రెడ్డి, వడియాల శేఖర్ రెడ్డి, భూంపల్లి శశిధర్ రెడ్డి, మునిందర్ రెడ్డి,ఆర్ సి రెడ్డి ఆనందరెడ్డి, రొండ్ల కరుణాకర్ రెడ్డి, దోర్నాల గంగారెడ్డి, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని బాలుర బాలికల, ఉన్నతపాఠశాల, విజ్ఞాన విద్యాలయంలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం కేజీ టు పీజీ విద్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్కు సన్మానం

**సూర్య బోయినపల్లి**



తడగొండ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రాజశేఖర్ రెడ్డి బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా నియామకం అయినందున సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆముదాల లక్ష్మారెడ్డి, కోశాధికారి గోగూరి చంద్రారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, వంచ కనుకారెడ్డి,వంచ మహేందర్ రెడ్డి,శీలం రాంచంద్రారెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన విజయదశమి వేడుకలు

## - ఏసిపి జి కృష్ణ పర్యవేక్షణలో దసరా - ప్రశాంతంగా ముగిసిన సంబరాలు





సూర్య కాల్వ శ్రీరాంపూర్.

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో విజయదశమి, దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా విజయదశమి రోజున దసరా వేడుకలను శని వారం ప్రజలు మండలంలోని అన్ని గ్రామాలలో దసరా పండుగను ఆనందోత్సవాల మధ్య అత్యంత వైభవంగా జరుపుకున్నారు. దసరా సందర్భంగా ఆయుద, వాహన పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జమ్మి ఆకులు సేకరించి బంధు మిత్రులకు, తల్లిదండ్రులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు ఒకరినొకరు అందించుకొని శుభాకాంక్షలు తెలిపి పెద్దల నుండి ఆశీర్వాదం పొందారు. అనంతరం రావణాసుర దహన కార్యక్రమాలు నిర్వహించారు. విజయదశమి మరెన్నో విజయాలు కల్పించాలని ఉదయము నుంచే భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వీధిలైట్లు తదితర ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎంపీఓ గోవర్ధన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, యూత్ నాయకులు, గ్రామాల పెద్దలు యువత, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.




# ‘ఖని’ లో అంబరాన్నంటిన దసరా సంబరాలు

## -వేలాది మందితో కిక్కిరిసిపోయిన స్టేడియం ప్రాంగణం



సూర్య-గోదావరిఖని:

పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన విజయ దశమి వేడుకలు అంబరాన్నంటాయి. గోదావరి ఖని చరిత్రలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు వేలాదిగా స్టేడియం వద్దకు చేరుకొని ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకల్లో పాల్గొనడం కనిపిం చింది. రామగుం డం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్, ఇతర సంస్థల సహకారంతో భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం విజయదశమి సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాలకు పూజలు చేసి, తదుపరి తనను కలిసిన వారికి జమ్మీ ఆకు ఇచ్చి ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని శు భాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం స్టేడియ ంలో జరిగిన ఉత్సవాలలో జబర్దస్త్ కమెడియన్లతో కామెడీ స్కిట్లు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల తోపాటు రావణాసురుని దహన కార్యక్రమాలు, భారీ ఎత్తున కనువిందు చేసే బాణాసంచా పేలు ళ్ల ను అట్టహాసంగా నిర్వహించారు. దసరా ఉత్స వాలను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వేలాదిమంది జనంతో కిక్కిరిసిపో యింది. ఈ వేడుకల్లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ సతీమణి శారద, సింగరేణి జిఎంలు డి.లలిత్ కుమార్, సూర్యనారాయణ తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు, పోలీసు అధి కారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.





# సరిలేరు నీకెవరు.. ఏసిపి కృష్ణ..

## - కాల్వ శ్రీరాంపూర్ లో ప్రశాంతంగా దసరా ఉత్సవాలు - గత 3 సంవత్సర నుండి దూరమైన ప్రజలు

## - ఏసీపీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు గత మూడేళ్లుగా దసరా ఉత్సవాలకు జమ్మి స్థలం వివాదంతో దూరమయ్యారు. ఓ వర్గానికి చెందిన వారు జమ్మి చెట్టు ఏర్పాటు చేసే స్థలం మాది అంటూ అంతవరకే వాడుకోవాలని,అక్కడ జమ్మి చెట్టు పెట్టె క్రమంలో వివాదం తలెత్తి గొడవ మొదలైంది. దీంతో గత 3 సంవత్సరాలు శమీ పూజలు జరగలేదు. గతంలో పనిచేసిన పోలీస్ ,రెవిన్యూ అధికారులు సమస్య పరిష్కారం కోసం కృషి చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఈ ఏడాది దసరాకు కూడా ఉత్సవాలు జరుగుతాయో లేదోనని గ్రామస్తులు ఆలోచనలో పడినప్పటికీ గతంలో ఇక్కడ కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేసిన గజ్జి




కృష్ణ ప్రస్తుతం పెద్దపల్లి ఏసీపీగా కొనసాగుతున్నాడు. గ్రామస్తులతో ఉన్న అనుబంధంతో దసరా ఉత్సవాలు జరిపేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు, వారితో స్వయంగా మాట్లాడి వివాదం పరిష్కరించడానికి ప్రత్యేకంగా కృషి చేశారు. అధికారులను అప్రమత్తం చేసి కుల పెద్దలకు, గ్రామస్తులకు అవగాహన కల్పించి వారితో మమేకమై ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలను జరుపుకోవాలని సూచించి సఫలీకృ తులయ్యారు. దీంతో దసరా ఉత్సవాలు ఈ ఏడాది విజయవంతం అయ్యాయి. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకోవడం తోపాటు దసరా ఉత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేసిన ఏసిపి గజ్జి కృష్ణను సరిలేరు నీకెవ్వరు కృష్ణ అంటూ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండగట్టు అంజన్న ఆలయం నిత్య అన్నదాన సత్రంలో దొంగతనం

## - సంబంధిత అధికారికి మేము జారీ చేశారు



సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో నిత్య అన్నదానం సత్రంలో బియ్యం బస్తాలు ఇతర సామాగ్రి చోరీకీ గురైనట్టు ఆలయ ఏఈఓ ఆంజనేయులు తెలిపారు. భక్తు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలయ అధికారులు సీసీ పుటేజి పరిశీలించి దొంగతనం చేసింది అన్నదానం సత్రం ఇంచార్జ్ రాములుగా గుర్తించారు ఈ మేరకు సంబంధిత అధికారి రాము లకు మెమో జారీ చేసినట్టుఆలయ ఏఈఓ ఆంజనేయులు తెలిపారు




# అమ్మవారి శక్తి ముందు సకల ప్రాణికోటి అల్పమైనదే

## - పురాణం మహేశ్వర శర్మ - సుందరేశ్వరుల దుర్గాభవానీల పట్టాభిషేకం,

## - అర్థనారీశ్వరీ అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు ర్యథోత్సవం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రుల చివరి రోజైనా ఆదివారం సుందరేశ్వరుల దుర్గాభ వానీల పట్టాభిేషకా మహెూత్సవాన్ని ఆలయ ధర్మాధికారి పురాణం మహే శ్వర శర్మ కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న అధ్యాత్మిక ప్రసంగం చేస్తు మాతా శక్తి ముందు మానవుడితో సకల ప్రాణిక ోటి అల్పమైనదే అన్నారు. భక్తితో మహాస్వాద్వి సమర్పించిన చిన్న తులసి ద్యళానికి మాధవుడు వశమైనట్టు అచంచల భక్తి తత్వాన్ని ఆకళింపు చేసుకుని మోక్షప్రాప్తి పొందాలన్నారు. ఆలయ మాడ వీధుల్లో సుందరే శ్వరుల దుర్గాభవానీల రథోత్సవాన్ని నిర్వహించారు. దుర్గాభవానీ అమ్మవారు అర్ధనారీశ్వరీ అలంకరణలో భక్తులకు ధర్శనమించారు. ఈ పూజా కార్య కమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# మహాత్మా నగర్ లో ఘనంగా రాంలీలా దసరా ఉత్సవ వేడుకలు

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని రాంలీలా మైదానంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాంలీలా దసరా ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాంలీలా వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు .ప్రతి ఏటా దసరా పండుగ రోజున నిర్వహించే రావణ వధ కార్యక్రమం రాంలీలా ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నాట్యాలు సాంస్కృతిక కళాకారుల ఆటా పాటలు అలరించాయి భారీ క్రాకర్ షో ప్రజలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇక సెలవు భవాని!

## - గంగామాత చెంతకు దుర్గమాత - పురవీధుల గుండా దుర్గామాత శోభాయాత్ర
## - ఆకట్టుకున్న యువకుల నృత్యాలు, కోలాటాలు..

**సూర్య జూలపల్లి**

శరన్నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత నిమజ్జనోత్సవం సందర్భంగా పురవీధుల్లో ఆదివారం శోభయాత్ర నిర్వహించగా గ్రామ ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.నవరాత్రులు పూజలందుకుని, మరో ఏడాది దాకా మీకు అండగా ఉంటానని అభయమిచ్చి,తనను నమ్ముకున్న వారికి విజయాలు కలగాలని ఆశీర్వదించి,తన సోదరి గంగమ్మ చెంతకు పయనమైన దుర్గమ్మ తల్లికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం నుంచే భక్తులు మండపం వద్ద దుర్గామాతను సందర్శించి, పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు అందంగా తీర్చిదిద్దిన వాహనంలో అమ్మవారిని పురవీధుల గుండా ఊరేగించారు. శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రావణ దహనం ప్రజలను ఆకర్షించింది.అనంతరం డీజే పాటలతో పురవీధులగుండా మహిళల కోలాటాలు,యువకుల నృత్యాలు ఆటపాటల మధ్య గంగానదికి తరలించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అందె శివప్రసాద్,కొండ రాంప్రసాద్,పాతకుల అనిల్,మడ్లపల్లి శ్రీనివాస్,తుమ్మ సత్యనారాయణ,వైద్య నందకిషోర్,దేవసాని సూర్యనారాయణ, అమర గాని సాయికుమార్,పిట్టల జనార్ధన్,కొంపల అజయ్,పాతకుల ఓదెలు,వేముల వెంకటేశం, వెంగళ శ్రీనివాస్,గంప కేతన్,దుర్గామాత భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పాత తరం నాయకుడు కొత్త రాజిరెడ్డి ఇకలేరు

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడ తెలుగుదేశం పార్టీ స్థాపించిన వ్యవస్థాపకుల్లో ఒకరైన కార్మిక నేత, ప్రముఖ రాజకీయ నాయకుడు కొత్త రాజిరెడ్డి (83) ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. 1982లో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు నాడు మేడారం అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న ప్రస్తుత రామగుండం నియోజక వర్గంలో టిడిపి పార్టీని స్థాపించి ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచారు. రాజకీయంగా ఎటువంటి అవకాశాలు రాకపోయి నప్పటికీ నిత్యం నిరుపేదలకు అండగా ఉంటూ ఇక్కడ చంద్రబాబు నాయుడు కాలనీ, చైతన్యపురి కాలనీ ఏర్పాటులో ఆయన ప్రధాన భూమిక పోషించి ఎంతో మంది నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేశారు. అంతేకాకుండా ఎంతోమంది నాయకులను పోలీసు ఎన్ కౌంటర్ ల నుంచి కాపాడారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నుంచి ఎదిగిన ప్రతి ఒక్క నాయకుడికి రాజకీయ గురువుగా ఉన్న కొత్త రాజిరెడ్డి ఇకలేరు అన్న విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, మాజీ నగర మేయర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, చిప్ప రాజేష్, పొగాకుల కొమురయ్య, కోటగిరి పాపయ్య, చింతల రాజిరెడ్డి, అనుమ రాయమల్లు, నిమ్మకాయల ఏడుకొ ండలు, కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం నాయకుడు అనంతుల మహేందర్ రెడ్డి తో పాటు పుర ప్రముఖులు ఆయన భౌతిక క్షాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో ఇప్పటివరకు కొనసాగిన కొత్త రాజిరెడ్డి భౌతికకయంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఆ పార్టీ శ్రేణులు నివాళి ఘటించారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రాజిరెడ్డి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు.

## ఘనంగా సాయినాధుని పుణ్య తిథివేడుకలు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని విలీన గ్రామమైన ఏకీన్ పూర్ లో ఆది వారం శ్రీ సాయిబాబా పుణ్య తిథివేడుకలు వైభవంగా నిర్వహిం చారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, కౌన్సిలర్లు బద్ది సుజాత మురళి , బలిజ పద్మ రాజారెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, ఏలేటి మహిపాల్ రెడ్డిలు పాల్గొని బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తుల తో పాటు పరిసర గ్రామాల ప్రజలు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా సాయిబాబా 106 వ పుణ్యతిథి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బాబా వారి 106 వ పుణ్యతిథి (మహాసమాధి) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బాబాకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 6వార్డు కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, 28వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ మేక పద్మావతి పవన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజ రాజేశ్వర స్వామి ఆలయం వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా మంది రంలో బాబా 106వ పుణ్యథితి వేడుకలు ఆదివారం జరిగాయి. భక్తుల స్వహస్తాల మీదుగా బాబా విగ్రహానికి పాలా భిషేకం గావించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా మాజీ చైర్ పర్సన్ టి. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్, కళాశ్రీ గుండేటి రాజు, నరేందుల ఆమర్, వుటూరి భాస్కర్, కొత్తపెల్లి శ్రీనివాస్, వి.ఎల్.ఎన్ రావు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన వడకాపురం సత్య వంశీ ఇటీవల వెలవడిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు.కాగ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వ కొలువు పొందిన సత్య వంశీ ని ఘనంగా సన్మానించారు.పట్టుదలతో చదువుల్లో రాణించి,గ్రామం నుండి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం పట్ల ఆయనను సంఘ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు అయిండ్లేని రాజరెడ్డి,గుజ్జుల కిరణ్ రెడ్డి,అంబల్ల భూమారెడ్డి,అయిండ్లేని కృష్ణారెడ్డి,బేతి మల్లారెడ్డి,కుర్మ వినోద్,సనోధ్,అయిండ్లేని రాజు,అయిండ్లేని భరత్,ఇద్దం మహిపాల్ రెడ్డి,అంబల్ల శశి,సూర సాయి కుమార్,చల్ల మహేందర్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న కరీంనగర్ జిల్లా ఎస్సి ఎస్టీ సెస్షన్ కోర్టు జడ్జి ఏ. నీరజ గారు

**సూర్య మల్యాల..**

ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయులు స్వామి వారిని ఆదివారం కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి ఏ నీరజ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలోఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళఅశోక్ స్థానాచార్యులు కపిందర్, ప్రధాన చార్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 లో 10వ తరగతి పూర్తి చేసిన,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజు అల్లీపూర్ గ్రామంలోని ఎద్దండి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం చేశారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను కూడా చర్చించారు.ఈ సమ్మేళనం ద్వారా విద్యార్థులు ఒకరికొకరు తమ గురించి పరిచయం చేసుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.అనంతరం అంతా ఒకే దగ్గర భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని సాయిరామా నది తీరంలో వెలసిన ప్రసిద్ధ సాయి బాబా పుణ్యక్షేత్రంలో ఆదివారం సాయి బాబా పుణ్యవతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సాయిబా బాను కోరుకున్నట్లు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం ,అన్నం అనిల్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం ,బలిజ రాజారెడ్డి , చింత రూపలత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కనక దుర్గ సేవా సమితి మహిశాసురుడు

**సూర్య జగిత్యాల టౌన్**




జగిత్యాల పట్టణంలోని అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా జంబిగద్దె వద్ద గత 7 సంవత్సరాలుగా సందేశాత్మక మహిషాసురున్ని ఏర్పాటు చేస్తుంటారు. ఈసారి గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువతను సే నో టు డ్రగ్స్ అంటూ ఆకట్టుకునే విధంగా మహిషాసుర మర్ధన చేయగా యువత,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని ఊరేగింపుగా టవర్ సర్కిల్ మీదుగా మోతె తటకంలో నిమజ్జనం చేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు మంగలహారతులచే, భవానీ దీక్ష స్వాములు , భక్తులు భక్త కీర్తనల మధ్య ఊరేగింపు సాగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మల్యాల లో ఘనంగా దసరా ఉత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు మాజీ సర్పంచ్ లంక రాజేశ్వరి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, దసరా ఉత్సవాల లో భాగంగా జమ్మి పూజ చేసి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సంధి విజయ సంజీవరెడ్డి, వార్డు సభ్యులు బొల్లి లింగమ్మ ఓదెలు, పంజాల ప్రియాంక సురేష్, బండారి రజిత సురేష్, రేండ్ల నగేష్, మాజీ ఉపసర్పంచ్ కూనారపు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసర్ల సాగర్ రెడ్డి, మామిడాల చంద్రమౌళి , బసవత్తుల జ్ఞానం ద చారి, ఎర్రబాటి రవి గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైభవంగా విజయదశమి వేడుకలు

**సూర్య రుద్రంగి**

మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన తండా గ్రామాల్లో విజయదశమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో దసరా వేడుకల సందర్భంగా ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు కోవెల పైనుండి ఊరేగింపుగా వెళ్లి ముందుగా గ్రామ పంచాయతీ వద్ద జమ్మి పూజ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జమ్మి వద్దకు చేరుకుని ఆనవాయితీగా వస్తున్న జమ్మిపూజ వేడుకలు నిర్వహించారు. అక్కడ నుండి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు, గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను మేళతాళాల నడుమ



ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవానికి స్వామివారు చేరుకోగానే నాయకులు, పూజారులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రావణాసురుడి బొమ్మను దుర్గామాత చేతుల మీదుగా దహనం చేశారు. అనంతరం ఒకరికి ఒకరు జమ్మి ఆకు ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు, నూతన వస్త్రాలు ధరించి దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా విజయదశమి వేడుకలు

**సూర్య జగిత్యాల**

దసరా పండుగ వేడుకలు శనివారం జగిత్యాలలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గోవిందుపల్లి నవదుర్గా నగర్ లో కొలువై ఉన్న నవ దుర్గా మాత శోభా యాత్ర పట్టణ పుర వీధుల్లో కన్నుల పండువగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా








తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జంబి గద్దె వద్దకు తీసుకువచ్చారు. జంబి గద్దె లోపల శమీ వృక్షాన్ని నెలకొల్పారు. విజయదశమి పర్వదినం సందర్భంగా జగిత్యాలలో మహిషాసురుని దహనం వైభవంగా జరిగింది. విజయదశమిని పురస్కరించుకుని యేటా జంబిగద్దె ప్రాంతంలో మహిషాసురుని ప్రతిమను దహనం చేస్తుంటారు. ఇందులో భాగంగా నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో మహిషాసురుని ప్రతిమను టపాసులు పెట్టి పేల్చారు. అనంతరం జమ్మి ఆకుతో అలయ్ బలయ్ పంచుకొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కిక్కిరిసిపోయింది.

## శాంతి స్థాపన కోసం దేవుని సేవ చేసే పాస్టర్ల త్యాగం గొప్పది

**సూర్య మంథని**



సమాజంలో శాంతి స్థాపన కోసం పాస్టర్లు చేస్తున్న త్యాగం గొప్పదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. ఆదివారం ప్రపంచ పాస్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో పాస్టర్ వల్లూరి ప్రభాకర్, పాస్టర్ మహేష్ లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్లు దేవుని సేవ చేస్తూ సమాజంలో శాంతి కోసం ఎల్లప్పుడూ ప్రార్థన చేస్తూ శాంతిని నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందె రమేష్, ఈర్ల సదానందం, దాసరి సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవినవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కొన్ని గ్రామాల్లో శనివారము దుర్గామాత నిమజ్జన కార్యక్రమం నిర్వహించగా మరికొన్ని గ్రామాల్లో ఆదివారము దుర్గామాతకు వీడ్కోలు పలికారు. గ్రామాల్లో వీధుల గుండా మహిళల కోలాటం ఆటపాటలతో, భక్తులు భజన కీర్తనలు పాడుతూ అత్యంత కన్నుల పండువగా, ఊరేగింపుగా వెళ్లి హుస్సేన్ మియా వాగు, మానేరు నదిలో నిమజ్జనం చేశారు. ఊషన్నపల్లి దుర్గా కమిటీ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నప్పుడు విడిపోయారు... 20 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు

**- శారద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని శారద విద్యానికేతన్ పాఠశాలలో 2004 2005 సంవత్సరంలో 10వ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసి పై తరగతుల కోసం వివిధ గమ్యస్థానాలకు చేరుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కమాన్పూర్ శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం జరిగింది. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పూర్వ విద్యార్థిని విద్యార్థుల తో పాటు వారికి అప్పుడు విద్యాభ్యాసం అందించిన గురువులు ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థులని విద్యార్థులు తమ తమ స్కూలింగ్ అనుభవాలతో పాటుగా ప్రస్తుత వారు మీ స్థాయిలో ఉన్నది వాళ్ళ కుటుంబ నేపథ్యాలను తెలుపగా తదుపరి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారి యొక్క అనుభవాలను మా ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులతో పాటు భవిష్యత్తులో ఇంకా ఏ విధంగా ఉండాలనే విషయం పైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఒకరికొకరు కష్టాల్లో, సుఖంలో, సంతోషంలో అందరూ ఒక కుటుంబం లాగా ఉండాలని, ఇకనుండి తోడుగా నిలవడం కోసం కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చుకునే విధంగా ముందుకు వెళుతూ ఒకరికి ఒకరు తోడుగా అండదండగా ఉండే విధంగా ఇకనుండి కొనసాగుతామని తీర్మానం చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా పూర్వ ఉపాధ్యాయుడైనటువంటి పూజ నందం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొంత ఆర్థిక సహాయం చేసి వారికి తోడుగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న సుదూర ప్రాంతాల నుంచి కూడా విచ్చేసినటువంటి విద్యార్థిని, విద్యార్థులు అందరిని ఉద్దేశించి ఉపాధ్యాయులు ప్రసంగించిన అనంతరం వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆధ్యాత్మితం ఆహారంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ముగించుకొని తిరుగు ప్రయాణం కావడం జరిగింది.

## ఘనంగా సాయి పుణ్యతిథి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని కృష్ణా రెడ్డి నగర్ కాలనీలో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం సాయి పుణ్యతిథి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చ నలు, అభిషేకాలు నిర్వహించారు. కాగడ హారతితో మొదలుకొని ఆలయ సంకీర్తన, అభిషేకం, పతాకారోహణ, స్వస్తి పుణ్యాహవాచనం, మంటప స్థాపన, స్థాపిత దేవత హవాసం, విశ్వకళ్యాణ యజ్ఞం, మహా పూర్ణాహుతి, కార్యక్రమాలను నిర్వహించారు. గీతా సత్సంగ్ సభ్యులు లలితా సహస్ర నామ పారాయణం, సంధ్య హారతి కార్యక్రమాలు నిర్వహించారు, సత్య సాయి భజన బృందం భజనచే హారతి జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణలు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్న పూజ నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ వేడుకల్లో మహా ఈవెంట్స్ రంగు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక సంగీత కచేరీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నర్సింహులు, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, మైలరపు లింబాద్రి, మాడిశెట్టి ప్రభాకర్, దొంతుల నాగ భూషణం, దొంతుల పవన్, నర్సింగ్ రావు, మట్టి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, సత్య సాయి సేవ బృందం భక్తులు పాల్గొన్నారు

## ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన అన్నా చెల్లెల్లు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన లక్కం రిషిత లక్కం మనిరాజ్ అనే అన్నా చెల్లెల్లు ఇటీవల ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన సందర్భంగా జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఆదివారం కలిశారు. ఎమ్మెల్సీ వారిని శాలువలతో సన్మానించి మేమంటో అందజేసి అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ సాయిబాబా పుణ్యతిథి వేడుకలు

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణం లోనీ సాయి రామా నది తీరంలో గల సాయిబాబా దేవాలయంలో ఆదివారం 106వపుణ్య తిథి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి స్వామివారికి కాగడ హారతి, ఆలయ సంకీర్తన, అభిషేకము, పతాకరోహణ,గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశాభిషేకముతో పాటు విశ్వకర్యాన యజ్ఞం, విశేష హారతి, తీర్థప్రసాదాలను వితరణ చేశారు సాయంత్రం సంధ్య హారతితో పాటు పల్లకి సేవ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీజారతి నిర్వహించారు. సాయినాధుని పుణ్యతీతి వేడుకల సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు జగిత్యాల జిల్లాతో పాటు కరీంనగర్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల భక్తులు హాజరై బాబను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కార్య నిర్వహణ అధికారి కే కాంత రెడ్డి త్రాగునీరు,క్యూ లైన్‌ల ఏర్పాటు, చలువ పందిర్లు, లడ్డు ప్రసాదలను ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మెల్యేను, ప్రజా ప్రతినిధులను వేద పండితులు వారిని పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ వేడుకలలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, భక్తులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వినియోగదారునిపై ఉడిపి హెూటల్ నిర్వాహకుల దాడి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో గల ఓ ఉడిపి హెూటల్ నిర్వాహకులు శనివారం వినియోగదారునిపై దాడికి పాల్పడ్డారు. జగిత్యాల పట్టణానికి చెందిన పాపన్న కిషన్ టిఫిన్ చేయడం కోసం ఉడిపి హెూటల్ కు వెళ్లి పూరీ కోసం టోకెన్ కొనుగోలు చేశాడు. అయితే నిర్వాహకులు ఎంతసేపు నిరీక్షించినా టిఫిన్ అందివ్వకపోవడంతో ఇదేమని ప్రశ్నించిన కిషన్ పై హెూటల్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ దసరా సమ్మేళనం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం నిర్వహించారు. శనివారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ పోటీల్లో విజేతలకు, దసరా క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జమ్మి ఆకులు పంచుకొంటూ అలయ్, బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, పబ్బా శివానందం, రాజ్ మోహన్, కండ్లే గంగాధర్, కాలగిరి గంగ రెడ్డి, రాజేశ్వర్, ఉప్పుగళ్ల మురళిదర్, దేవేందర్ రావు, నారాయణ, సత్యనారాయణ, పుప్పాల నర్సింగా రావు, క్యాదాసు నాగయ్య, కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్ మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.